ప్రజాశక్తి

సోమవారం 3 జులై 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



పరస్పర దాడులు చేసుకుంటున్న వైసిపి నాయకులు

రోడ్డెక్కిన గ్రూపుల పోరు

- వైసిపి నాయకుల పరస్పర దాడులు
- ఓ వ్యక్తికి గాయాలు
- టంగుటూరులో తీవ్ర ఉద్రిక్తత
- ఇరుగ్రూపులను చెదరగొట్టిన పోలీసులు

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపిలోని గ్రూపుల పోరు రోడ్డెక్కింది. వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, మాజీ ఇన్‌ఛార్జి డాక్టర్ మాదాసి వెంకయ్య మధ్య వర్గ పోరు రోజు రోజుకు ముదురుతోంది. వారి అనుచరుల కవ్వింపు చర్యలు దాడికి దారి తీస్తున్నాయి. ఇరుగ్రూపుల నాయకులు టంగుటూరులో ఆదివారం పరస్పర దాడులకు తెగబడ్డారు.

అందిన సమాచారం మేరకు... వైసిపి మాజీ ఇన్‌ఛార్జి పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఆదివారం మధ్యాహ్న సమయంలో టంగుటూరులోని దక్షిణ బైపాస్ ప్లైఓవర్ సమీపంలోనున్న జునో బేకరీ వద్ద సేద తీరుతున్నారు. అదే సమయంలో వరికూటి అశోక్ బాబు అక్కడకు వచ్చాడు. కొద్ది సేపటి తర్వాత డాక్టర్ వెంకయ్య గ్రామానికి వెళ్లేందుకు తన కారు ▶ 2లో

ఇచ్చేది సర్టిఫికెట్లే కదా..

- జగనన్న సురక్షకు అంత ప్రచారం అవసరమా?
- కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలే అధికంగా జారీ



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

కుల,ఆదాయ,నేటివిటీ సర్టిఫికెట్లు విద్యార్థులకు అవసరం ఉంటుంది. కాలేజీల్లో చేరే సమయంలో వీటిని ఇవ్వాల్సి ఉంది. ఎస్‌సి,ఎస్‌టి, బిసి విద్యార్థులకు ఇవి తప్పని సరిగా ఉండాలి. ఇతరులకు కూడా ఓబీసీ పేరుతోనూ సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఇవన్నీ ఏళ్ల తరబడి ఉన్న అవసరాలే. వీటిని జూన్ నెలలో ఎక్కువగా ఇవ్వాల్సి ఉంది. అప్పుడే విద్యా సంవత్సరం మొదలు కానుంది. విద్యాసంస్థల్లో దరఖాస్తుకు ఇవి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం వీటిని జారీచేసేందుకు ఓ కార్యక్రమాన్ని తెచ్చింది. ఇప్పటి వరకూ జగనన్న సురక్ష అంటే ఏమిటో జనానికి తెలియలేదు. దీని ద్వారా కూడా బటన్ నొక్కితే డబ్బులు వస్తాయా?అనే ఆలోచనకు కూడా కొందరు వెళ్లారు. అయితే సురక్షపేరుతో ఇపుడు సర్టిఫికెట్ల జారీ కార్యక్రమాన్ని క్యాంపెయిన్‌లాగా చేపట్టారు. దీనికి పెద్ద ఎత్తున పోస్టర్లు వేశారు. వైసిపి ఇన్‌ఛార్జులు కొందరు తమ నియోజకవర్గాల్లో పెద్దపెద్ద ప్లెక్సీలు కట్టారు. వాటిపై తమ ఫొటోలు, సిఎం జగన్ ఫొటోలు పెట్టారు. సురక్ష కార్యక్రమంలో సేవలను వినియోగించు కోవాలని కోరారు. వాస్తవానికి ఈ సర్టిఫికెట్లు అన్నీ రొటీన్‌గా ఇచ్చేవే. దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తహశీల్దార్లు జారీ చేస్తారు. అయితే క్షేత్రస్థాయిలో విఆర్‌ఒ పరిశీలించాలి. పాలనా వ్యవస్థలో వచ్చిన మార్పుల్లో ఇటీవల వరకూ ఆన్‌లైనులో దరఖాస్తు చేసుకుంటే అవి తహశీల్దారు లాగిన్‌లోకి వెళతాయి. ఆయన విచారణ చేయించి ఆమోదం ఇవ్వాలి.అపుడు తిరిగి మీ సేవా కేంద్రాలకు వస్తే సర్టిఫికెట్లును ప్రింటు తీసి ఇస్తున్నారు. సచివాలయాలు వచ్చాక అక్కడే దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఏదో కారణంతో సర్టిఫికెట్లు జారీ కష్టంగా మారింది. జాప్యం జరుగుతోంది. అన్నిటికీ ఆధార్ లింకు చేయడంతో అడ్రస్ సరిగాలేదనో.. వేలిముద్రలు లేవనో.. పేర్లు సరిగా లేవనే కారణాలతో నిలిపేస్తున్నారు. ఆధార్ అప్‌డేట్ కాకుండా ఏ సర్టిఫికెట్ రావడం లేదు. వీటి కోసం కూడా తిరుగుతూనే ఉన్నారు. ఇపుడు విద్యార్థులు విద్యాసంస్థల్లో ప్రవేశాలు జరుగుతున్నందున ఎక్కువ మంది కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం సురక్ష క్యాంపుల్లో ఇవే అధికంగా ఉన్నాయి. తొలిరోజున 87 సచివాలయాల పరిధిలో క్యాంపులు పెట్టారు. 1,455 మంది వాలంటీర్లు సేవల్లో ఉన్నారు. 89,763 కుటుంబాలను కవర్ చేశారు. 18,428 సర్టిఫికెట్లు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం.. ఇక్కడ పాలకపక్ష నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. సర్టిఫికెట్ల జారీకి ఇంత ప్రచారం.. హంగామా అవసరమా? అనే చర్చ కూడా సాగుతోంది. ఈ కార్యక్రమంపై ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులతో సిఎం జగన్ వర్క్‌షాపు కూడా నిర్వహించారు. అర్హులైన వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం మంచిదే. అందుకు ప్రత్యేక క్యాంపు పెట్టడం కూడా అభినందనీయమే. అయితే చేస్తున్న పని కన్నా జరిగే ప్రచారం ఎక్కువగా ఉండటమే ఆశ్చర్యం కలిగిస్తోంది.చర్చకు తావిస్తోంది.

పర్చూరు వైపు

క్రికెటర్ 'అంబటి' చూపు

- గుంటూరు పార్లమెంట్
- పర్చూరు అసెంబ్లీ టిక్కెట్ల కోసం ప్రయత్నాలు



పర్చూరులో క్రీడాభిమానులతో క్రికెటర్ అంబటి రాయుడు(ఫైల్)

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

క్రికెటర్ అంబటి రాయుడు త్వరలోనే రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నారని వార్తలు వెలువడుతున్నాయి ఈ నేపథ్యంలో ఆయన వైసిపి తరుపున గుంటూరు ఎంపీగా లేదా పర్చూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేయ వచ్చునన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గత నెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ అంబటి రాయుడు కలిశాడు. ఈ సందర్భంగా క్రీడా, రాజకీయ అంశాల గురించి వారు చర్చించినట్లు తెలిసింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో రాష్టం లోని ఏదో ఒక స్థానం నుంచి వైసిపి తరఫున అంబటి పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో తన సొంత జిల్లా గుంటూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. మూడు రోజుల క్రితం పర్చూరు లో కూడా పర్యటించి క్రీడాభిమానులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయలేదు. అయితే రానున్న ఎన్నికల్లో పోటీకి ఉత్సాహంగా ఉన్నట్లు వెల్లడైంది. నాడు- నేడు పథకం నిధులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు బాగున్నాయని, రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలుఉపయోగ పడుతున్నాయని రైతులు చెబుతున్నారంటూ అంబటి రాయుడు ఈ సందర్భంగా కితాబు ఇచ్చాడు. సీఎం జగన్‌ను తాను కలిసిన సందర్భంలో రాష్ట్రంలో స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే అంశాన్ని తన తాత దగ్గర నుంచి నేర్చుకున్నానని అంబటి రాయుడు ఈసందర్భంగా చెప్పడం జరిగింది.రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమయిన అంబటి రాయుడు తనకు అనుకూలమైన స్థానం కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలుస్తుంది. గుంటూరు నుంచి ఎంపీగా పోటీ చేయబోతున్నారని లేదా పర్చూరు నుంచి పోటీ చేయవచ్చునని తెలుస్తుంది.ప్రస్తుతం పర్చూరు నియోజకర్గ వైసిపిలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఒకరిపై మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. వైసిపి ఇన్‌ఛార్జీగా ఆమంచి కృష్ణమోహన్ బాధ్యతలు చేపట్టాక పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గ తయ్యాయి. వీటిపై వైసిపి పెద్దలు ఆరా తీస్తు న్నారు. ఐ ప్యాక్ బృందం, ఇంటిలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారాన్ని రాబట్టు ▶ 2లో



పాయాత్రలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

పోలవరం నిర్వాసితుల

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించిన తర్వాతనే ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ పోలవరం పోరుకేక పేరుతో సిపిఎం ఆధ్వర్యంలో గత 20న ప్రారంభమైన పాదయాత్ర ఆదివారం హనుమాన్ జంక్షన్ కు చేరుకుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సారథ్యంలో వందలాది మందితో సాగుతున్న ఈ మహా పాదయాత్రకు ప్రకాశం జిల్లా నుంచి వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం బందం సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో 392 గ్రామాలు, ఒక లక్ష ఆరు వేల కుటుంబాలు, మూడు లక్షల 50 వేల మంది గిరిజనులు మునిగిపోతుంటే కేవలం 56 గ్రామాలను,16 వేల కుటుం బాలను మాత్రమే ప్రభుత్వం మునిగిపోతున్న ప్రకటించటం అమానుషమన్నారు. ప్రాజెక్టు పరిధిలో మునిగిపోతున్న ప్రతి కుటుంబానికి పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాము అధికారం లోకి వస్తే పరిహారాన్ని ఆరున్నర లక్షల నుంచి రూ. 10.50 లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు నిర్వాసితుందరికీ ఆర్‌ఆర్ ప్యాకేజీలో ▶ 2లో

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణం

ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహకాలు ● జాతీయ స్థాయిలో ఐఎఫ్ఎస్ టాప్ ర్యాంకర్‌కు సన్మానం

ప్రజాశక్తి-బాపట్ల

రోటరీ క్లబ్ బాపట్ల నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం బాపట్ల పట్టణం విజయలక్ష్మీపురంలోని రోటరీ కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. 2023-24వ సంవత్సరానికి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రావూరి వీరరాఘవయ్య, కార్యదర్శిగా కోళ్లపూడి ఉపేంద్రగుప్తా, కోశాధికారిగా వేజెండ్ల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మోరిశెట్టి సుధీర్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ హోదాలో నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిస్టిక్ గవర్నర్ పివి రంగారావు, పీ విష్ణుబాబు, శరత్‌బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నూతన కార్యవర్గం ప్రమాణ



శ్రీకాంత్ ను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ బాపట్ల నూతన కార్యవర్గం

స్వీకారం సందర్భంగా ఇటీవల విడుదలైన సివిల్ సర్వీస్ ఫలితాలలో ఐఎఫ్ఎస్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కొల్లూరు వెంకట శ్రీకాంత్‌ను సన్మానించారు. ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, జూనియర్ ఇంటర్లో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన గండూరి భవ్యను ఘనంగా సన్మానించారు. పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు గ్లౌజులు అందజేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పిన్నిబోయిన శ్రీమన్నారాయణ వ్యవహరించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీడీవో ఏ రాధాకృష్ణ, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సీనియర్ సభ్యులు బొమ్మిశెట్టి రాంబాబు, జిట్టా శ్రీనివాసరావు, బుర్లె రామసుబ్బారావు, కొల్లా శ్రీనివాసరావు, జూలకంటి వెంకట కృష్ణారావు, యర్రా నాగేశ్వరావు, తాళ్లూరి మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, నల్లమల్లి శ్రీనివాసరావు, నల్లమల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



డాక్టర్ బాబురావును అభినందిస్తున్న మాజీ డిస్ట్రిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి

డాక్టర్ బాబురావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-చీరాల

వైద్యరంగంలోనూ మరోవైపు రోటరీ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ ఐ బాబురావు గత సంవత్సర కాలంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రోటరీ సేవలను విస్తరించారని, ఆయన సేవలు అభినందనీయమని రోటరీ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అటు వైద్య రంగంలోనూ ఇటు రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలలోను అనేక సేవలు అందించి రోటరీ క్లబ్ అభివృద్ధికి తనవంతు సహకారాలు ఎంతగానో అందించారని అన్నారు. ఈ నేపథ్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా డాక్టర్ బాబురావు తో పాటు కమిటీ సభ్యులు రిలీవ్ అయ్యారని అన్నారు. ఈ నేపథ్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష మొక్కలు నాటి, గడియార స్తంభం ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులుగా మామిడాల శ్రీనివాసరావు, సెక్రటరీగా చీరాల కృష్ణమూర్తి ట్రెజరర్‌గా పూలు దాసు రామకృష్ణతో పాటు 35 మంది డైరెక్టర్స్ చేత ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ డివి సురేష్, ఇన్నర్ వీల్‌క్లబ్ సుభాషిణి, లలితకుమారి, పార్వతి, మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, పివి తులసీ, బి హేమంత్ కుమార్, గుర్రం రాఘవరావు, పొద మురళి, కరణం శ్రీనివాసబాబు, వలివేటి మురళీకృష్ణ, రోటరీ, ఇన్నర్ వీల్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.



బొల్లిపల్లి వినూత్నకు అభినందనలు తెలియజేస్తున్న జైభీమ్ భారత్ పార్టీ నాయకులు

ఐఎఎస్‌కు ఎంపికైన వినూత్నకు అభినందన

ప్రజాశక్తి-రేపల్లె

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పరీక్షలో 462వ ర్యాంకు, ఏపీలో ఎస్సీ కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించి ఐఎఎస్‌కు ఎంపికైన కుమారి బొల్లిపల్లి వినూత్నకు జై భీమ్ భారత్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఆదివారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం కారుమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామస్తులు, బంధుమిత్రులు ఏర్పాటు చేసిన అభినందన సభలో వినూత్నకు అభినందనలు తెలిపి బుద్ధుని ప్రతిమను బహూకరించారు. పార్టీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ పెనుమాల సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ, పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్, రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు తదితరులు ఉన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-సంతనూతలపాడు: పేర్నమెట్టలో గల ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో దడాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. సర్వ నేత్రాలయ హాస్పటల్ వైద్యులు డాక్టర్ మానస 150 మందికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ముందులు అందజేశారు. దడాల వెంకటేశ్వర్లును పలువురు అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో జనసేన జెండాను ఎగురవేయాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగురవేయాలని సంత నూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటి భాగం అధ్యక్షులు యాదల కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో మండలాధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాల కోటేశ్వరరావు మాట్లాడుతూ మనము వేసే ఓటు మన బిడ్డల భవిష్యత్తు కోసం తప్ప రాజకీయ పార్టీ నాయకులను అందలం ఎక్కించేందుకు మాత్రం కాదని సూచించారు. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. మద్దిపాడు మండలంలోని కార్యక్రమాలు జిల్లాకే ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు తిరుమల శెట్టి చిరంజీవి, మండల క్రియాశీలక కమిటీ సభ్యులు గుండా బత్తుల సోమశేఖర్, సింగరాజు మధుమని రాజా, ఆలపాటి శేషారావు, పొన్నం అయ్యప్ప, ఆరె వెంకటేశ్వర్లు, ప్రేమ్ సుమన్, అంజయ్య నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంగలకుర్తి సుకన్య, పాములపర్తి మణికంఠ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన గ్రూపుల పోరు

(మొదటి పేజీ తరువాయి)

వద్దకు వచ్చాడు. ఆ సమయంలో వెంకయ్య కారుకు అడ్డుగా వరికూటి అనుచరుల బైకులు పెట్టి ఉన్నాయి. దీంతో వెంకయ్య బైకులు అడ్డుతీయాలని కోరారు. ఈ క్రమంలో వారి వద్ద వాగ్వాదం చోటు చేసుకుంది. చివరకు ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఇరువురి అనుచరులు మరింత రెచ్చిపోయారు. ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న తోపులాట, దాడిలో శింగరాయకొండకు చెందిన డాక్టర్ వెంకయ్య అనుచరుడు కుంచాల శివ సాయికుమార్‌కు గాయాల య్యాయి. దాడి గురించి సమాచారం అందుకున్న టంగుటూరు, జరుగుమల్లి ఎస్ఐలు షేక్ ఖాదర్ బాషా, వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఇరు గ్రూపుల వారిని చెదరగొట్టారు. దాడిలో గాయపడిన శివకుమార్‌ను ఒంగోలు రిమ్స్ కు తరలించారు. అనంతరం డాక్టర్ వెంకయ్య తన అనుచరులతో కలిసి టంగుటూరుకు వెళ్లి తనపై జరిగిన దాడి ఖండిస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా టంగుటూరు వేదికగా వైసిపిలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్టానం చోద్యం చూడటం గ్రూపుల పోరుకు మరింత ఆజ్యం పోసినట్లు అవుతుందని నియోజక వర్గ ప్రజలు భావిస్తున్నారు. పార్టీలో జరుగుతున్న ఘటనల కు సంబంధించిన సమాచారం అధిష్టానం వద్ద ఉంది. నాన్చుడి ధోరణితో సామాన్య కార్యకర్తలు సైతం గ్రూపుల పోరులో నలిగిపోతున్నారు. ఇప్పటికకైనా పార్టీ అధిష్టానం గ్రూపుల పోరుకు చెక్ పెట్టాలని వారు కోరుతున్నారు.

పాదయాత్రకు సంఘీభావం

(మొదటి పేజీ తరువాయి)

భూమికి భూమి ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. తాము పుట్టిన ఊరు, పెరిగిన ప్రదేశాలను, పొలాలు, స్థలాలతో పాటు, సర్వసం కోల్పోయిన నిర్వా సితులను ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూడటం తగదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టు నిర్మాణం, కట్టల నాణ్యత, అవినీతిపై మాట్లాడు తున్నారన్నారు. అణగారిన, అభాగ్యులైన నిర్వాసితులను, వ్యవసాయ కార్మికులను పట్టించు కోకపోవడం విచారకర మన్నారు. నిర్వాసితుల సమస్యను ప్రధాన ఏజెండాగా మార్చి, వారి రక్షణ కోసం పాదయాత్రను చేపట్టిన సిపిఎం బందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి నిర్వాసితుల సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాదయాత్ర బందానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున రూ. 5 వేల సంఘీభావం నిధిని అందజేశారు. సంఘీభావం తెలిపిన బందంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా నాయకులు కెజి. మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు ఉన్నారు.

పర్చూరు వైపు క్రికెటర్ 'అంబటి' చూపు

(మొదటి పేజీ తరువాయి)

తున్నారు. ఏలూరి సాంబశివరావును ఎదుర్కోవడం కష్టమన్న భావనతో కాపు సామాజికవర్గానికి చెందిన ఆమంచి కృష్ణమోహన్‌ను వైసిపి అధినేత జగన్ ఇన్‌చార్జిగా నియమించారు. పర్చూరు అభ్యర్థి ఆమంచి అయితే టిడిపికి గట్టిపోటీ ఇవ్వగలడు అనేది జగన్ అభిప్రాయంగా ఉంది.పర్చూరు నియోజకవర్గంలో మొదటి నుంచి వైసిపికి చెందిన కొందరు నేతలు, ప్రజాప్రతినిధులు తమ పనుల కోసం మాజీ మంత్రి బాలినేని లేదా ఎంపీ నందిగం సురేష్ వద్దకు వెళ్ళేవారు.ఆమంచి ఇన్‌ఛార్జీగా వచ్చాక కూడా ఇదే ఆనవాయితీ కొనసాగింది. ఇరు గ్రూపులకు సర్ధిచెప్పడం అధిష్టానానికి భారంగా మారినట్లు తెలుస్తుంది. ఆమంచి రానున్న ఎన్నికల్లో చీరాల నుంచే పోటీ చేస్తారని ఆయన అనుయాయులు గట్టిగా చెబుతున్నారు. పర్చూరు నేతల్లో కూడా ఇదే ప్రచారం ఊపందుతుంది. ఈ పార్టీ పెద్దలు ఐ ప్యాక్ టీమ్, ఇతర మార్గాల్లో పర్చూరులో వైసిపి పరిస్థితు లపై సర్వే చేపట్టినట్లు తెలుస్తుంది. ఎన్నికల సమయంలో పర్చూరులో పోటీ చేయడం ఇష్టం లేని ఆమంచి చీరాలకు ఏమి చేయాలన్న కోణంలో ప్రత్యాన్నాయ మార్గాలపై పార్టీ పెద్దలు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన క్రికెటర్ అంబటి రాయుడు ఇక్కడ సరిపోతా రని భావిస్తున్నట్లు సమాచారం. పర్చూరు నుంచి కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని బరిలో నిలపాలని జగన్ భావిస్తున్నారు. అంబటి రాయుడు గుంటూరు ఎంపీగా లేదా పర్చూరు నుంచి అసెంబ్లీకి పోటీచేయవచ్చునని తెలుస్తుంది.

గుప్త నిధుల కోసం తవ్వకాలకు యత్నం

గ్రామస్తుల అప్రమత్తతతో పట్టుబడ్డ ఆరుగురు దుండుగులు ● ఒకరు పరారు ● విచారణ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-బేస్తవారిపేట

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలంలోని పిట్టికాయ గుళ్ల గ్రామ సమీపంలోని పురాతన పిటికేశ్వరాలయంలో శనివారం అర్ధరాత్రి ఏడుగురు దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలకు ప్రయత్నించినట్లు సమాచారంతో అప్రమత్తమైన గ్రామస్తులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన గిద్దలూరు నియోజకవర్గంలో సంచలనం కలిగించింది. కొందరు దుండగులు గుప్త నిధుల తవ్వకాలకు ప్రత్యేక కారులో శనివారం రాత్రి దేవాలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండడంతో విషయాన్ని గమనించిన దేవాలయ కాపలాదారుడు గ్రామస్తులకు విషయాన్ని తెలియజేశారు. వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు ఒక్కసారిగా దుండుగులను చుట్టుముట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకడు పరారయ్యాడు. ఈ విషయం బేస్తవారిపేట ఎస్ఐ మాధవరావుకు సమాచారం అందించిన గ్రామస్తులు దుండుగులలో



గ్రామస్తులకు పట్టుబడిన నిందితులు

ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీ అయినట్లు గ్రామస్తులు ఎస్ఐకి తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే తమ సిబ్బందితో పిటికాయగుళ్ల దేవస్థాన ప్రాంతానికి చేరుకున్న ఎస్ఐ మాధవరావుకు ఆరుగురు నిందితులను గ్రామస్తులు అప్పజెప్పారు. మాధవరావు వారిని స్థానిక పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేపట్టారు. సంఘటన ప్రాంతం నుంచి పరారైన నిందితుడి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పరారైన వ్యక్తి తాడివారిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు చర్చించుకుంటున్నారు. గుప్త నిధుల కోసం తవ్వకాలకు ప్రయత్నించిన వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన వ్యక్తులని స్థానికులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇదే దేవాలయంలో కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతుండడంతో గుర్తించిన స్థానికులు వారికి దేహశుద్ధి చేసి అప్పట్లో పోలీసులకు అప్పజెప్పిన సంఘటనలు ఉన్నాయి. తాజాగా మరోసారి అదే విధమైన సంఘటన జరగడంతో దీనివెనుక స్థానిక ప్రాంత సహకారం ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి జరిగిన సంఘటనపై ఆదివారం సాయంత్రం ఆలయం వద్దకు చేరుకున్న పోలీసులు పట్టుబడ్డ వ్యక్తులతో విచారణ ప్రారంభించారు.

నూతన కార్యవర్గం ప్రమాణం

.ప్రజాశక్తి-పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు నూతన కార్యవర్గం ప్రమాణం చేసింది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంగులూరు గ్రామానికి చెందిన కరణం హనుమంత రావు, సెక్రటరీగా షేక్ కాలేషా వలి, ట్రెజరర్‌గా గుర్రం ఆంజ నేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం పంగు లూరులోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీజీఎన్ డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతమైన పంగు లూరు క్లబ్బు గత 16 సంవత్సరాలుగా అంచెలంచెలుగా ఎదుగుతూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరాభి మానాలు పొందటం గర్వకారణం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ అనేక రకాలుగా ప్రజలకు తన సేవలు అందిస్తూ విస్తత పరుస్తుందని అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో 40 అంబులెన్స్‌లను పంపి క్షతగాత్రులకు అనేక రకాల వైద్య సేవలు అందించిందని తెలిపారు. జూబ్లీహిల్స్ క్లబ్ ద్వారా గుండె జబ్బులు ఉన్న పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నా మని, ఎవరి పిల్లలకు గుండె జబ్బులు ఉన్న ఎంతమందినైనా



ప్రమాణం చేస్తున్న కరణం హనుమంతరావు

తీసుకొస్తే ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని రాంప్రసాద్ హామీ ఇచ్చారు. సైకిళ్లు, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, ఇతర రకాల మరెన్నో ప్రజలకు ఉపయోగపడే వస్తువులను ప్రజలకు అందిస్తున్నామని, మన డిస్ట్రిక్ ద్వారానే ఎక్కువ సంఖ్యలో ఇవ్వటం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు. పంగులూరు క్లబ్బులో సభ్యుల సంఖ్యను పెంచాలని, మరో ఏడాదిలోపు ప్రతి సభ్యుడు ఒక కొత్త సభ్యుని చేర్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొల్లా సింగారావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, క్లబ్ సభ్యులు పలువురు ప్రసంగించారు. అంతకుముందు అధ్యక్షుడు హనుమంతరావు దంపతులను సభ్యులు సన్మానించారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటే చర్యలు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రౌడీ షీటర్లు, పాత నేరస్తులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రస్తుత చట్టాల గురించి వివరించి, సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీలు, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని కోరారు. వారితో సన్నిహితంగా వుండే వ్యక్తుల వివరాలు, వారి జీవనోపాధి ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాల న్నారు. వారు కలుస్తున్న వ్యక్తులపై నిఘా వుంచి, మరల ఏదైనా నేరం చేసే అవకాశం ఉన్నదా అను సమాచారాన్ని తెలుసుకోవాల న్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధిస్తామని వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్లో పరిధిలో రౌడీ షీటర్లకు, పాత నేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణకు కూడా వెనుకాడబోమని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని నేతివారిపాలెం గ్రామ సమీపంలోని పొలాల్లో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ వై పాండురంగారావు తెలిపారు. నిందితుల వద్ద రూ.20 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో కొండపి ఎస్ఐ వైవి రమణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోగొట్టుకున్న బ్యాగును అందిస్తున్న మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

ప్రజాశక్తి-బాపట్ల

సముద్ర స్నానానికి వచ్చిన యువకులు పోగొట్టుకున్న బ్యాగును మెరైన్ పోలీసులు తిరిగి అప్పగించిన సంఘటన ఆదివారం బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో జరిగింది. మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన జయదేవ్ బిశ్వాల్ సూర్యలంక బీచ్‌కు వచ్చాడు. బీచ్‌లో బ్యాగ్ బ్యాగు పోగొట్టుకున్నాడు. మెరైన్ పోలీసులు విధులు నిర్వహిస్తున్న బాపట్ల రూరల్ పోలీసులు సూర్యలంక ఆటోస్టాండ్ దగ్గర బ్యాగ్ కోసం గాలించారు. అయితే ఆటో డ్రైవర్ సుబ్రహ్మణ్యం నిజాయతీగా బ్యాగులు తెచ్చి సూర్యలంక మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావుకు, అవుట్ పోస్ట్ సిబ్బందికి అప్పజెప్పాడు. వెంటనే మైక్ ద్వారా బ్యాగు దొరికినట్లు సమాచారం అందించారు. పోగొట్టుకున్న జయదేవ్ బిశ్వాల్‌దిగా గుర్తించి బ్యాగును అందజేశారు. ఆటో డ్రైవర్ నిజాయితీకి మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు అభినందించారు. బ్యాగును అందజేసిన వారిలో రూరల్ హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మాజీ సర్పంచ్ నరసింహస్వామికి నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

వాసవి, మహిళా క్లబ్బుల ఆధ్వర్యంలో ఆదివారం సంతనూతలపాడు మాజీ సర్పంచ్ సిగాకొల్లి నరసింహస్వామి 8 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. నరసింహస్వామి కుమారుడు సీనియర్ జర్నలిస్ట్ సిగాకొల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ జి రంగనాథ్, రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సిహెచ్ సత్యనారాయణ, జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, వాసవి, మహిళా క్లబ్ అధ్యక్షులు జి బదిరి నారాయణ, జి పద్మజ, గౌరవ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు, కార్యదర్శులు వివి శేషారావు, సిహెచ్ చంద్రావతి, కోశాధికారి కే సుబ్బారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శరత్‌బాబు, వాసవి జిల్లా ప్రతినిధులు వివిన్ ప్రసాద్ రావు, జి ఎల్ ప్రసాద్‌రావు, చక్కా సుబ్బరాయుడు, చలువాది శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడు

బాలుడిపై వీధి కుక్కల దాడి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్: మండలంలోని వి కొప్పరపాడు గ్రామంలో ఐదు సంవత్సరాలు బాలుడిపై వీధి కుక్కలు తీవ్రంగా దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వి కొప్పెరపాడులో బహిర్భూమికి వెళుతున్న 5 సంవత్సరాల వయసున్న డెపావత్ అయిష్ నాయక్, (తండ్రి) పేతురు నాయక్ అనే విద్యార్థిపై కుక్కలు దారుణంగా దాడిచేశాయి. కుక్కల దాడిలో బాలుడికి ఒళ్లంతా గాయాలయ్యాయి. అది గమనించిన గ్రామస్తులు వీధి కుక్కలను రాళ్లతో తరిమికొట్టారు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలుడికి ప్రస్తుతం ఒంగోలు రిమ్స్‌లో చికిత్స చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు మండలంలోని గ్రామాల్లో వీధి కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని హనుమంతరాయునిపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఆరుబయట నిద్రిస్తున్న ఏడుగురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మనుషులతో పాటు వీధి కుక్కలపై పశువులపై పిచ్చికుక్క దాడి చేసింది. క్షతగాత్రులను 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్క దాడిలో కొండమ్మ, వెంగమ్మ, రమణమ్మ, బాలకొండయ్య, మహబూబ్‌వలి, రమణ, మరో వ్యక్తి గాయపడ్డాడు. హనుమంతరాయుని పల్లి గ్రామ సమీపంలో పుల్లారెడ్డిపల్లి, బాల్‌రెడ్డిపల్లి, ఎర్రంశెట్టివారిపల్లి గ్రామాలు ఉన్నాయి. పిచ్చికుక్క సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పిచ్చి కుక్కను బంధించి తమకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

అద్దంకి వాసి అమెరికాలో మృతి

ప్రజాశక్తి అద్దంకి



అద్దంకి పట్టణానికి చెందిన పొట్టి రాజేష్ కుమార్ ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉంటూ నిన్న ఉదయం ప్రమాదవశాత్తు బీచ్‌లో మరణించాడు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, రాజేష్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను చరవాణిలో పరామర్శించారు. మృతదేహం స్వదేశానికి పంపేలా భారతీయ రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకునేందుకు పలువురు తెలుగు ప్రవాసభారతీయులతో, తానా ఫౌండేషన్ ప్రతినిధులతో చరవాణిలో మాట్లాడారు. చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి-నగరం: మండల పరిధిలోని చిన్నమట్లపూడి గ్రామ పంచాయతీ శివారు మండే మాలపల్లిలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయని స్థానికుల వివరాల ప్రకారం.. మధ్యాహ్నం ఒంటిగంట 40 నిమిషాల సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల రెండు పూరిల్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు మండే వెంకటేశ్వరరావు సన్నాఫ్ భాస్కరరావు మండే భాగ్యారావు, సన్నాఫ్ అబ్రహాం లకు సంబంధించినవి ఇళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయని ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పిన ఉపయోగం లేదని స్థానికులు తెలియజేశారు.



ఉప్పాల అమర్నాథ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మందకృష్ణ

అమర్నాథ్ కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి-చెరుకుపల్లి: ఉప్పాల అమర్నాథ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. చెరుకుపల్లి మండలం ఆళ్లవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన పదో తరగతి విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులను మందకృష్ణ మాదిగ పరామర్శించారు. నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని అమర్నాథ్ తల్లికి, సోదరికి మందకృష్ణ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న చిడిపోతు వెంకట్రావు, జ్యోతి, వీరభద్రస్వామి

జీవన విధానంలో మార్పుతో ఆరోగ్యం

ప్రజాశక్తి-అద్దంకి

ఆహారంలో మార్పులు, వ్యాయామం చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఎంఎస్ ఎంసిహెచ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, గ్యాస్ట్రో లేబర్ సర్జన్ చిడిపోతు వెంకట్రావు అన్నారు. ఆదివారం మండలంలోని నాగులపాడు గ్రామంలో మంగమూరి రాఘవులు వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 30 మందికి ఈసీజీ, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. గుండె జబ్బుల సమస్యలపై గుండె శస్త్ర చికిత్స వైద్య నిపుణులు కరి వీరభద్రస్వామి మాట్లాడుతూ ఇటీవల గుండెపోటు మరణాలు ఎక్కువగా ఉన్నాయని, ఆహారంలో మార్పుల ద్వారానే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. గుండెకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యులు వడ్లవల్లి జ్యోతి, ఎస్‌డి హాకీమ్ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న వడ్డవల్లి వీరనారాయణ

ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి-పంగులూరు

గత సంవత్సరం కొత్తగా ఏర్పడిన అద్దంకి మండలం తిమ్మాయపాలెం, పంగులూరు మండలం బూదవాడ గ్రామాల్లోనీ ఇంటర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఆర్జెడి విఎస్ సుబ్బారావు కోరిక మేరకు ఈ రెండు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. 22 వేల రూపాయల ఖరీదైన ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించాలని వీరనారాయణ కోరారు.

ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరిట..

ప్రతిపక్షం ఓట్ల తొలగింపునకు కుట్ర

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



టిడిపి నాయకులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి/సంతమాగులూరు

ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరిట రాష్ట్ర వ్యాప్తంగా అధికార వైసీపీ ప్రతిపక్షం ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తోందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి హనుమంతరావు అన్నారు. టీడీపీ ప్రిలిమినరీ మేనిఫెస్టోపై సంతమాగులూరు మండలంలోని కొప్పరం, సజ్జాపురం, బండివారిపాలెం, పత్తేపురం, మిన్నెకల్లు, వెల్లల చెరువు గ్రామాల నేతలతో విస్తృతస్థాయి సమావేశం అడ్డరోడ్డులోని ఎమ్మెల్యే అతిథి గృహంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. గ్రామాల వారీగా నేతలతో సమావేశమై మినీ మేనిఫెస్టోను ప్రతి ఇంటికీ తీసుకు వెళ్లాలని కోరారు. ప్రతి 300 మంది ఓటర్లకు కుటుంబ సారథిని, ఓటరు పేజీ నేస్తం పేరుతో ప్రతి 60 మంది ఓటర్లకు ఒకరిని ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ఎన్నికలకు ముందు గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక దానిఊసే ఎత్తడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముందుచూపు వల్లే గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఏపీలో ఏర్పాటు చేసిన ఐటీ కంపెనీలను వైసీపీ ప్రభుత్వం వెళ్లగొట్టిందని మండిపడ్డారు. కొత్తగా కంపెనీలు ఏర్పాటు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడం వైసిపి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసిపి పాలనలో ఊసేలేని డిఎస్సి, పట్టించుకోని సిపిఎస్ రద్దు, ప్రభుత్వ శాఖల్లో క్షేత్రస్థాయి ఖాళీల లెక్కలకు మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చి ఆయా ప్రభుత్వ శాఖల్లో వందల సంఖ్యలో ఖాళీలను చూపించి, నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారన్నారు. వైసీపీ కార్యకర్తలకు ఇచ్చిన వాలంటీర్ల పదవులు, ఆర్టీసీ విలీనంతో లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు, వాలంటీర్ పోస్టులను ఉద్యోగాల్లో చూపించడం హేయం. ప్రత్యేక హెూదా సాధించి ఉద్యోగ విప్లవం తెస్తాం అని మాట ఇచ్చి వైసీపీ నిరుద్యోగులను నిండా ముంచిందని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రభుత్వ శాఖల్లో 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం కేవలం 10 వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి చేతులు దులుపుకుందని అన్నారు. ఆశగా ఎదురు చూసిన లక్షలాది మంది నిరుద్యోగులు నిరాశకు గురయ్యారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం డీఎస్సీ ఊసెత్తడంలేదన్నారు. రెండు లక్షల మంది డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. డీఎస్సీ ప్రకటిస్తే 25 వేల మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయన్నారు. పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, వివిధ ప్రభుత్వ శాఖల్లో క్షేత్రస్థాయి ఖాళీల లెక్కలకు ప్రభుత్వం ప్రకటించిన లెక్కలకు పొంతన లేదని అన్నారు. ప్రభుత్వ విధానాలతో అనేకమంది ఉపాధి కోల్పోయారు. ఇసుక విధానంలో వేలాదిమంది ఉపాధి కోల్పోయారని తెలిపారు. గోపాల మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లను వైసిపి ప్రభుత్వం రోడ్డును పడేసి నిరుద్యోగ శాతం పెంచిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రానైట్ క్వారీలు, పాలిషింగ్ యూనిట్లు మూతపడ్డాయి. దీంతో ఆ పరిశ్రమలు మూసివేసే స్థితిలో ఉండడం వల్ల వేలాదిమంది ఉపాధి కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని, వేలాది మంది యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే నెలరోజుల్లోపే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగుల డీఏ,పీఆర్సీ ప్రస్తావనే లేదు,ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది. టిడిపి హయాంలో 20 శాతం పైగా ఐఆర్ ఇచ్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలుగుదేశం హయాంలో నిరుద్యోగులకు నెలకు రూ.2000 వేలు నిరుద్యోగ భృతి అందిస్తే... వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని రద్దు చేసిందని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువత కోసం 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, యువగళం నిధి కింద యువతకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భతి అందజేస్తామని అన్నారు. యువత వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు తొందరలో ఉందని ఎమ్మెల్యే గొట్టిపాటి హెచ్చరించారు.

ప్రభుత్వమే రైతులను ముంచింది

రైతు భరోసా కేంద్రాల ద్వారా కాలం చెల్లిన మినుము విత్తనాలు ● అదీ రెట్టింపు ధరకు.. ● దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి-పంగులూరు

నకిలీ విత్తనాలను, నకిలీ పురుగుమందులను అరికడతామని చెప్పి, వారం రోజుల క్రితం విత్తన షాపులను, ఫెర్టిలైజర్స్ షాపులను అధికారులతో తనిఖీలు చేయించిన ప్రభుత్వం, కాలం చెల్లిన విత్తనాలను రైతులకు అమ్మి తనే రైతులను మోసం చేసిన సంఘటన పంగులూరు మండలంలో వెలుగు చూసింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను, నాణ్యమైన ఎరువులను సరఫరా చేస్తామని ఒకవైపు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, అదే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను దగా చేసి తన పబ్బం గడుపుకోవటానికి చేస్తున్న ప్రయత్నమే ఇందుకు ఉదాహరణ. ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసే మినుము విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుకు సబ్సిడీపై సరఫరా చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మినుము విత్తనాలు సరఫరా చేస్తోంది. తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన మినుము విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్ లోని రైతులకు సబ్సిడీ ధరపై పంపిణీ చేస్తోంది. బాపట్ల జిల్లాకు 27 క్వింటాళ్ల 48 కిలోల విత్తనాలను పంపించింది. ఇటీవల వర్షాలు బాగా కురిసి, భూమి పదును కావడంతో రైతులు ఈ సీజన్లో మినుము సాగు చేయడానికి ముందుకు వచ్చారు. పంగులూరు మండలంలోని కొండమంజులూరు గ్రామానికి చెందిన చింతల చిన్న బాపయ్య 24 కేజీలు, నార్ల తాతారావు 20 కేజీలు, చింతల సుబ్బారావు 20 కేజీల మినప విత్తనాలు పంగులూరులోని రైతు భరోసా కేంద్రం – 1లో కొనుగోలు చేసి శనివారం ఎద పెట్టారు. అయితే మొదట్లో గమనించని రైతులు, విత్తనాలు ఎదపెట్టిన తరువాత ఆ విత్తనాల సంచులపై ఉన్న స్లిప్పును చూసి నిర్ఘాంతపోయారు. ఆ విత్తనాలను తెలంగాణ స్టేట్ సీడ్స్



రైతు భరోసా కేంద్రంలో రైతుకిచ్చిన తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ వారి మినుము విత్తనాల సంచి

డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఆ విత్తనాలు 2022వ సంవత్సరం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలలో ప్యాకింగ్ చేశారు. ఆ విత్తనాలను 9 నెలలు లోపు మాత్రమే విత్తుకోవలసి ఉంది. అంటే అవి గత సంవత్సరం వ్యవసాయ సీజన్లో విత్తాల్సిన విత్తనాలు. అక్కడ మిగిలిపోయిన విత్తనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసి ఇక్కడ రైతులకు అమ్ముతోంది. ఆ విత్తనాలు తొమ్మిది నెలల తర్వాత నాటితే మొలక శాతం తగ్గుతుందని, పంట దిగుబడి కూడా తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. పైగా నాలుగు కేజీల విత్తనాల బ్యాగు 205 రూపాయలకు అమ్మాలని బ్యాగుపై ఉన్న స్లిప్పులో ఉన్నప్పటికీ రైతు భరోసా కేంద్రంలో మాత్రం 330 రూపాయలు తీసుకుంటున్నారని రైతులు 'ప్రజాశక్తి'కి తెలిపారు. కాలం చెల్లిన విత్తనాలను రైతులు అంటగట్టడంతో పాటు, రేటు కూడా ఎక్కువ చేసి రైతులు దగ్గర డబ్బులు అధికంగా గుంజుతున్నారు. గమనించిన రైతు చింతల చినబాపయ్య వ్యవసాయ అధికారికి తెలియజేయడంతో విత్తనాలను వెనక్కి తీసుకుంటామని ఆ అధికారి సలహా ఇచ్చినట్లు బాపయ్య తెలిపారు. అయితే ఆపాటికే ఆ ముగ్గురు రైతులు విత్తనాలను ఎద పెట్టారు. మండలంలోని కోటపాడు, కొండమూరు, కొండమంజులూరు, ముప్పవరం గ్రామాలకు చెందిన పలువురు రైతులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల నుంచి రైతులను కాపాడవలసిన ప్రభుత్వమే కాలం చెల్లిన విత్తనాలు తీసుకొచ్చి రైతులకు అమ్మి రైతులను నిలువునా దగా చేయటం సరింది కాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలంచెల్లిన విత్తనాలను ప్రభుత్వమే అమ్మడం దుర్మార్గం

తలపనేని రామారావు, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి

కాలం చెల్లిన విత్తనాలను తీసుకొచ్చి ప్రభుత్వం రైతులకు అమ్మటం దుర్మార్గమని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు విమర్శించారు. ఒకవైపు నకిలీ విత్తనాలను, నకిలీ ఎరువులను అరికడతామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం, అధికారులు కాలం చెల్లిన విత్తనాలని తెలిసి కూడా రైతులకు ఏ విధంగా అమ్ముతున్నారని, ఇది రైతులను దగా చేయడమే అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే లంచాలకు, మామూళ్లకు లొంగిపోయి అధికారులు తెలంగాణలో వదిలేసిన విత్తనాలను ఇక్కడ అమ్ముతున్నారని విమర్శించారు. గత సంవత్సరం సాగు చేయాల్సిన విత్తనాలు ఈ సంవత్సరం సాగు చేస్తే మొలక శాతం తగ్గిపోయి, దిగుబడులు కూడా తగ్గిపోతాయని, దీనివలన రైతాంగం పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. తెగుళ్లు, వాతావరణ ప్రభావంతో ప్రతి ఏటా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సింది పోయి, ప్రభుత్వమే ఈ విధంగా మోసం చేయటం అన్యాయమని అన్నారు. అధికారులు వెంటనే విత్తనాలను వెనక్కి తీసుకొని రైతులకు మంచి విత్తనాలు సరఫరా చేయాలని, రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిధిలోని కెవి. పాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ఆదివారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పమిడివెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు బూచేపల్లి వెంకాయమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమలంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు మోహనరావు, సింగయ్య, మన్నం శ్రీధర్ పాల్గొన్నారు. **దర్శి :** సమస్యలు పరిష్కారం కోసమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. దర్శి నగర పంచాయతీలోని హ్యాపీ హోంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ప్రవేశ పెట్టి గ్రామవాలంటరీల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరు మహేష్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. **శింగరాయకొండ :** పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపాడు. మండల పరిధిలోని కలికివాయ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు గడప గడపకూ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కట్టా శోభారాణి ఉప సర్పంచి సంపూర్ణ, గుండవరపు శ్రీహరిరెడ్డి, గౌరవరపు నాగేశ్వర్‌రెడ్డి, చామల వేణుగోపాల్‌రెడ్డి, చిడిపూడి కష్ణారెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న వెంకాయమ్మ



ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారులు

ఉత్సాహంగా క్రికెట్ ఎంపికలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మంగమూరు రోడ్డులోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మినీ లార్డ్స్ గ్రౌండ్స్‌లో ప్రకాశం జిల్లా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ క్రికెట్ ఎంపికలు ఆదివారం ఉత్సాహంగా జరిగినట్లు అడహక్ కమిటీ కన్వీనర్ ఎం.వీరరాఘవ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికల్లో మొత్తం 45 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 4 నుంచి విజయవాడ మూలపాడు ఎసిఎ గంగరాజు స్టేడియంలో నిర్వహిస్తున్న సీనియర్ ఇంటర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ఎంపికలలో కోచ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని పొందూరు గ్రామంలో జగనన్న కాలనీ నిర్మాణానికి గ్రామ నాయకుడు ఏలూరి వంశీకష్ణ ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎస్‌టి కుటుంబాలకు చెందిన ఏడు గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శేషగిరిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సోషలిస్ట్ నాయకులు ములాయం సింగ్ యాదవ్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బొట్లా రామారావు విజ్ఞప్తి చేశారు. స్థానిక జునో బేకరీ వద్ద విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న గుంటూరు జిల్లా కాజా టోల్ ప్లాజా సమీపంలో నిర్వహిస్తున్న ములాయం సింగ్ విగ్రహావిష్కరణకు అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదాయపన్ను శాఖ సహాయ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీమకుర్తి ఎంఇఒగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి



చీమకుర్తి ఎంఇఒగా ఎస్. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆదివారం గుంటూరులో నిర్వహించిన ఎంఇఒల బదిలీల ప్రక్రియలో వెంకటేశ్వర్లు చీమకుర్తి-1 ఎంఇఒగా నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇప్పటి వరకూ ఇక్కడ ఎంఇఒగా విధులు నిర్వహిస్తున్న టి. రవి నాగులుప్పలపాడు ఎంఇఒగా నియమితులయ్యారు.

ఎంఇఒగా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి



పొదిలి -1 ఎంఇఒగా శ్రీనివాస రెడ్డి నియమితులయ్యారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఇప్పటి వరకూ పొదిలి ఎంఇఒగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరెడ్డిని పొదిలి-1 ఎంఇఒగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.



రోడ్డుకు అడ్డుగా ఏర్పాటు చేసిన పైపు లైన్

ప్రమాద భరితంగా పైపులైన్

ప్రజాశక్తి -రాచర్ల

మండల పరిధిలోని గుడిమెట్ట ఎస్‌సి కాలనీలో తాగునీటి అవసరాల రీత్యా ఇటీవల పైప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. వాస్తవంగా రోడ్డు మార్జిన్‌లో భూమిలోపల పైపులైన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే సిమెంట్ రోడ్డుపై ఏర్పాటు చేశారు. ఫలితంగా వాహన చోదకులు ప్రమాదాలకు గురవు తున్నారు. రాత్రి సమయంలో పైపులైన్ కనిపించ పోవడంతో వాహనాలు అదుపు తప్పి బోల్తా కొడుతున్నాయి.వాహన చోదకులు గాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైను భూమిలోపల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర త్వరలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించనున్నట్లు తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు తెలిపారు. కాటూరివారిపాలెంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు అధ్యక్షతన తెలుగు యువత సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 10 కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించనున్న లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు తెలుగు యువత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ, మండల పట్టణ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల విచారణ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి తాలూకా న్యూస్ వాట్సాప్‌లో వైసిపి, టిడిపి నాయకులు పరస్పరం వివాదాస్పద పోస్టులు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో వారి వాదోపవాదాలు జరిగాయి. ఈ ఘటనపై పోలీసులు ఆదివారం విచారణ చేపట్టారు. పొదిలికి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా పెట్టిన సోషల్ మీడియా పోస్ట్‌పై వైసిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణకు హజరైన గౌస్ బాషాకు మద్దతుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం కొనేదెలా..!

- మండుతున్న గడ్డి ధర

- అవస్థలు పడుతున్న పోషకులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలో పరిగడ్డి కొరత ఏర్పడింది. వర్షాలతో పైరు దెబ్బతినడం, కొన్ని చోట్ల పండినా యంత్రాలతో నూర్పిడి చేయడంతో వరి గడ్డి మిగలలేదు. మిలిగిన కొద్దిపాటి గడ్డిని కొందరు రైతులు కట్టలు కట్టించుకున్నారు. మరి కొందరు పొలంలోనే కలియ దున్నేశారు. దీంతో కొందామన్నా స్థానికంగా గడ్డి లభించడం లేదు. ఎండల కారణంగా పచ్చిమేత లభ్యత తగ్గింది. దీంతో ఎన్నడూ లేని విధంగా గడ్డికి గిరాకీ ఏర్పడింది. దీంతో పశు పోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాడి పోషణ ఎక్కువే..

నియోజకవర్గంలో పాడి పోషణ ఎక్కువ. గేదెలు, ఆవులు దాదాపు లక్ష వరకు ఉన్నాయి. తగినంత మేత లేకపోతే పాల దిగుబడి పడిపోతుంది. ప్రస్తుతం మేత కొరత తలెత్తడంతో పశు పోషణ కష్టంగా మారింది. ప్రత్యామ్నాయంగా ఇతర పోషకాలు ఇద్దామన్నా వాటి ధరలు అమాంతం పెరిగాయి. ఈ నేపథ్యంలో వరిగడ్డి ధర అకాశాన్నంటుతుంది. గత ఏడాది అక్టోబరు, నవంబర్‌లో ట్రాక్టర్ గడ్డి రూ. 8 వేలు ఉండగా ఇప్పుడు రూ. 18 వేలకు చేరింది. లారీ వరిగడ్డి అయితే రూ. 45 వేలు పలుకుతుంది. కొందరు గుడివాడ ప్రాంతం నుంచి ఇక్కడి తెచ్చి విక్రయిస్తున్నారు.



నియోజకవర్గంలో పశువులు ఇలా..

నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 17,600 ఆవులు, గేదెలు, 28,000 మేకలు గొర్రెలు ఉన్నాయి. పుల్లలచెరువు మండలంలో 28,500 ఆవులు, గేదెలు, 28,000 మేకలు, గొర్రెలు, త్రిపురాంతకం మండలంలో 16,000 ఆవులు, గేదెలు, 8,000 మేకలు, గొర్రెలు, పెద్దదోర్నాల మండలంలో 15,000 ఆవులు, గేదెలు, 45,000 మేకలు, గొర్రెలు, పెద్దారవీడు మండలంలో 12,000 ఆవులు, గేదెలు, 16,000 మేకలు, గొర్రెలు ఉన్నాయి.

ప్రభుత్వమే ఆదుకోవాలి

మంగే నాయక్, నరవతాండా



వరిగడ్డి అందుబాటులో లేదు. బయట కొందామంటే ట్రాక్టర్ ధర రూ.18 వేలు చెబుతున్నారు. ఖనిజ లవణాలు, ప్రభుత్వమే స్పందిచ్చిఇ పశు పోషకులను ఆదుకోవాలి.

జగన్‌ను మించిన రాక్షసులు లేరు : ఉగ్ర

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

చరిత్రలో ఉన్న రాక్షసులు అందరినీ మించిన రాక్షసుడు సిపిఎం జగన్మోహన్ రెడ్డిఅని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వేములపాడు, మహమందాపురం గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓడితే రాష్ట్రం గెలిచినట్టే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరెడ్డి, ముమ్వా రంగసాయి, చీకటి వెంకటసుబ్బయ్య, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, బ్రహ్మంగౌడ్, సర్పంచి తిరుపతయ్య, కొడాలి రోశయ్య, కోటపాటి శేషయ్య పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

వాహనదారులకు అవగాహన

ప్రజాశక్తి- కొమరోలు

మండల పరిధిలోని పాములపల్లి గ్రామ సమీపంలో కడప, అమరావతి రాష్ట్రీయ రహదారిపై సిఐ దేవ ప్రభాకర్, ఎస్ఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో ఆదివారం నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ దేవ ప్రభాకర్ వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.

తాతిరెడ్డిపల్లిలో అంధకారం

ప్రజాశక్తి- కొమరోలు

మండలం తాతిరెడ్డిపల్లి గ్రామంలో అంధకారం అలుముకుంది. పది రోజులుగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో చీకటిలో పాములు, విష పురుగులు సంచారిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఏ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని మారెళ్ల ఎస్‌సి కాలనీకి చెందిన విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్సిల్, పెన్నులు ఆదివారం ఉచితంగా అందజేశారు. నోసిన రోశయ్య బడుగు రవీంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కందులకు పరామర్శ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొంది ప్రస్తుతం మార్కాపురంలోని తమ స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని యర్రగొండపాలెం మండలం వీరాయపాలెం గ్రామ టిడిపి నాయకులు ఆదివారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కందులను పరామర్శించిన వారిలో టిడిపి నాయకుడు మస్తాన్. కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా ఒంగోలు డిఎస్‌పి వి. నారాయణస్వామి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సముద్రంలో మునుగుతూ ఏడుగురు మృతిచెందినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తీరంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జగదీష్, ఎస్ఐ సాంబశివరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

8న పంటల బీమా నగదు జమ

ప్రజాశక్తి-కొండపి

రైతుల ఖాతాలో ఈనెల 8న పంటల బీమా నగదు జమ చేయనున్నట్లు ఎఒ డి.విజయకుమార్ తెలిపారు. ఖరీఫ్ 2022 సీజన్‌కు సంబంధించిన వైఎస్ఆర్ పంటల బీమా పథకం డబ్బులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కంది పంట 3670.49 ఎకరాలకు గాను రూ.4,52, 40,865.26, సజ్జలు 41.19 ఎకరాలకు గాను రూ.44,103.84 కలిపి మండల రైతులకు వారి ఖాతాల్లో రూ.4,52,84,969 జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హుల జాబితా రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రచురించినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికలకు సమయం లేదని...

జనంలోకి మాజీ ఎమ్మెల్యే 'కందుల'

ప్రజాశక్తి-మార్కాపురం

టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి 2024లో వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కందుల నారాయణరెడ్డి పూర్తి స్థాయిలో కోలుకోక ముందే... జనంలోకి వస్తున్నారు. ఎన్నికలు ఎంతో దూరంలో లేవని... టిడిపి శ్రేణులను సిద్ధంగా ఉండాలని తనను పరామర్శించేందుకు వచ్చిన నేతలు, కార్యకర్తలకు కోరుతున్నారు. కందుల వీల్‌చైర్‌లో కూర్చుని వచ్చిన వారితో మాట్లాడుతూ కాలం గడుపుతున్నారు. కందుల నారాయణరెడ్డి మూడు సార్లు ఓటమి చెందారు. ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచిస్తున్నారు.

టిడిపి శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసుకునేందుకు ఈ



ప్రజలతో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

పాటికే తగిన ప్రణాళికలను కందుల నారాయణరెడ్డి రూపొందించుకున్నారు. టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పర్యటన తరువాత ఏకధాటిగా కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలనుకున్నారు. ఈ క్రమంలో మే 16న తెల్లవారు జామున యర్రగొండపాలెం సమీపంలోని గురిజేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. తాను నడవ లేకపోయినా... వీల్‌చైర్‌లో జనాన్ని కలిసేందుకు కందుల సిద్ధ పడుతున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో మార్కాపురం నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని తన నివాస గృహం వద్ద సోమవారం నిర్వహించనున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలకు గెలుపు ఎలా అనే అంశంపై దిశా నిర్దేశం చేయనున్నారని తెలిసింది.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : సిఐ

ప్రజాశక్తి- కొండపి

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని స్థానిక సిఐ వై.పాండు రంగారావు తెలిపారు. కొండపి పంచాయతీ పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మన ఊరి ఆరోగ్య వికాసం నూతన భవనాన్ని సిఐ , ఎస్ఐ వై.వి రమణయ్య, ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కంకణాల కృష్ణమోహన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ కృష్ణమోహన్ అభినందనీయులని కొనియాడారు. అనంతరం డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ కృష్ణమోహన్, భవన దాతలు గుంటుపల్లి కోటయ్య, పద్మావతి దంపతులను సన్మానించారు. అనంతరం 56 మంది షుగరు, బిపి రోగులకు డాక్టర్



భవనాన్ని ప్రారంభిస్తున్న సిఐ పాండు రంగరావు

కృష్ణమోహన్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావులపల్లి కోటరాజు, గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, రావెళ్ల చెంచయ్య, మన ఊరి ఆరోగ్య వికాసం కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని గంగపాలెం, నర్సయపాలెం గ్రామాల్లో సోమవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు రవీంద్రరెడ్డి తెలిపారు. అధికారులు రెండు గ్రామాలలో రెండు బృందాలుగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉపాధి పనులపై 'ప్రజావేదిక'

ప్రజాశక్తి-దొనకొండ

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గత ఏడాది నిర్వహించిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో రూ.7,64,39,647 విలువైన 860 పనులు నిర్వహించారు. మెటీరియల్స్‌కు రూ.2,69,30, 748 చెల్లించారు. వీటిపై సామాజిక తనిఖీ ఎస్ఆర్‌సి సుమన్ ఆధ్వర్యంలో డిఆర్‌పిలు తనిఖీలు చేపట్టారు. పీడీ శీనారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావేదికలో నివేదికలు చదివి వినిపించారు. పలు గ్రామాల్లో చేపట్టిన పనుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయకపోవటం, వేలిముద్రలు లేకుండా, సంతకాలు లేకుండా పేమెంట్స్ చేయటం, పూడికతీత పనుల్లో కొద్దిమేర వ్యత్యాసాలను గుర్తించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీరాణి, అబుడ్స్‌మెన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడి ఉషామురళీ, ఎంపీడీవో వసంతరావునాయక్, ఏపీవో దేవయ్య, ఉపాధి సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూలో పాల్గొంటనే..

ఉపాధి పనులకు హాజరు

కూలీలకు నాయకుల బెదిరింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొందరు వైసిపి నాయకులు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొంటేనే ఉపాధి హామీ పథకంలో హాజరు వేస్తారని బెదిరిస్తున్నట్లు కలికివాయి గ్రామానికి చెందిన వైసిపిలోని రెండు గ్రూపు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ఉపసర్పంచి, వార్డు మెంబర్లు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఓ వైసిపి నాయకుడు అందరినీ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఫీల్డ్‌అసిస్టెంట్ విషయంలో దళితులకు అన్యాయం చేసినట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో తాము పని చేసిన తాము ఇప్పుడు వైసిపిలో ఉన్నట్లు తెలిపారు. గడపగడపకూ కార్యక్రమంలో పాల్గొనపోతే ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పథకం పనులకు వచ్చిన వారికి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

హాజరు వేయమని చెప్పడం ఎంతవరకూ సబబు అని వారు ప్రశ్నించారు. పార్టీలో తమకు గౌరవం ఇవ్వడం లేదని, ఇప్పుడు బెదిరింపులకు దిగటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. వైసిపిలో ఉంటూ అదే పార్టీ నాయకులపై బెదిరింపులకు దిగటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి సంపూర్ణ, పాటిబండ్ల కోటేశ్వరరావు, రామకోటయ్య, సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దర్శిలో నేడు 'స్పందన'

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని శ్రీశ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో దర్శి నియోజక వర్గ స్థాయిలో జిల్లా కలెక్టరు దినేష్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తహశీల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- కొమరోలు

మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామానికి ఆర్మీ ఉద్యోగి మందా రంగయ్య ఇటీవల మృతిచెందాడు. అందులో భాగంగా రంగయ్య కుటుంబ సభ్యులను టిడిపి గిద్దలూరు నియోజక ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం రంగయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
సోమవారం 3 జులై 2023

ఆ గుమస్తా రూటే సప'రేటు'

- కొత్తపేట పంచాయతీ దళిత కార్యదర్శికి వేధింపులు, బ్లాక్ మెయిల్
- లేని ఫిర్యాదును ఉందంటూ చిత్రీకరిస్తూ లక్షల్లో డిమాండ్
- రూ.10 లక్షలు ఇస్తే అంతా సెట్ చేస్తానంటూ బేరాలు

ప్రజాశక్తి-చీరాల

ఆ పంచాయతీని గుమస్తా శాసిస్తున్నాడు. ఆయన మాటే వేదం.. చెప్పిందే శాసనం. అధికార పార్టీ నేతలు, ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయంటూ సిబ్బందిని సైతం తన కనుసన్నల్లో నడుపుతూ పై అధికారులకు కావలసిన మర్యాదలు చేస్తూ ఆ పంచాయతీని తన గుప్పెట్లో పెట్టుకున్నాడు. కార్యదర్శితో మంచిగా ఉంటూ బాహుబలి సినిమాలో వెన్నుపోటు పొడిచిన కట్టప్ప మాదిరిగా కార్యదర్శి గురించి తప్పుడు ప్రచారం చేస్తూ మరోవైపు అసలేం తెలియనట్లు నటిస్తూ చేయాల్సింది చేస్తున్నాడు అనే ఆరోపణలు ఉన్నాయి. గుమస్తా తీరును ప్రశ్నించి పద్ధతి మార్చుకోవాలని కార్యదర్శి రమేష్ చెప్పటంతో అప్పటి నుంచి కార్యదర్శిపై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది.

అసలేం జరిగింది?

వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీలో గుమస్తాగా పనిచేస్తున్న ఆ గుమస్తా, బాపట్ల జిల్లా డిపిఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్ వెంకటేశ్వర్లుకు సుపరిచితుడు. అయితే కొత్తపేట పంచాయతీలో కార్యదర్శిగా రమేష్‌బాబు విధులు నిర్వహిస్తున్నాడు. దళితుడైన ఈ కార్యదర్శి ఈఓఆర్‌డిగా ప్రమోషన్‌లో కూడా ఉన్నారు. అయితే కార్యదర్శికి సన్నిహితంగా ఉండే గుమస్తా వెంకటేశ్వర్లుకు ఏ పురుగు తొలిచిందో ఏమో కానీ ఆ పంచాయతీలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలు మొత్తం డిపిఓ కార్యాలయంలోని గుమస్తాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండేవాడని తెలిసింది. కొత్తపేట పంచాయతీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కార్యదర్శిగా ఉన్న మీపై ఫిర్యాదు అందిందని గత నెలలో కార్యదర్శి రమేష్ దృష్టికి గుమస్తా తీసుకువచ్చారు. అంతటితో ఆగకుండా గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో రూ.4 లక్షలు అడుగుతున్నారని, అలా చేస్తే ఫిర్యాదు కూడా చించివేస్తారని, అయితే తనకు కొంత ఇవ్వాలని డిపిఓ గుమస్తా ఎస్ వెంకటేశ్వర్లు అడుగుతున్నట్లు కట్టప్ప రమేష్ దృష్టికి తెచ్చారు. ఆ మర్నాడు డిపిఓ కార్యాలయంలో ఎంక్వయిరీ పూర్తిగా ఆపటానికి ప్రాసెస్ కనుక్కున్నానని, మొత్తంగా రూ.10 లక్షలు చెల్లిస్తే సరిపోతుందని డిపిఓ సిబ్బంది చెప్పినట్లు కార్యదర్శి రమేష్ దృష్టికి తెచ్చారు. దీంతో ఒక్కసారిగా కంగుతిన్న కార్యదర్శి తాను ఎలాంటి తప్పు చేయలేదని అసలు అవకతవకలు జరగకుండానే రూ.10 లక్షలు ఎందుకు ఇవ్వాలని కట్టప్పను ప్రశ్నించాడు. దీంతో అప్పటి డిపిఓ ఏ రమేష్‌ను రంగంలోకి దింపి గత నెల 24న కొత్తపేట పంచాయతీ ఇన్‌స్పెక్షన్‌కు వచ్చేలా చేశారు.

ప్రత్యేక అధికారి పరిపాలన లోపంతో రగడ

కొత్తపేట పంచాయతీ ప్రత్యేక అధికారిగా శేషయ్య కొనసాగుతున్నారు. అయితే ఆయన తన రోజువారీ విధులపైనే దృష్టి వహించి పంచాయతీ అభివృద్ధి, అక్కడ పరిస్థితులను పూర్తిస్థాయిలో పట్టించుకోకపోవడంతో ఉద్యోగులతో సమన్వయం లోపించినట్లు తెలిసింది. 2021 నుంచి నియోజకవర్గంలో రామన్నపేట మినహా మిగిలిన పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలనే ఉంది. పంచాయతీ నిధులు ప్రత్యేక అధికారి సమక్షంలోనే ఆయన అనుమతితో డ్రా చేస్తారని, అలాంటి సందర్భాలలో కార్యదర్శి అవకతవకలకు ఎలా పాల్పడతారన్న ప్రశ్న అందరినీ ఆలోచింపచేస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే పెద్ద తిమింగిలాలు బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



కొత్తపేట పంచాయతీ కార్యాలయం

గుమస్తాపై ఆరోపణల వెల్లువ..

కొత్తపేట పంచాయతీలో గుమస్తాపై అనేక ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. జిల్లా ఉన్నతాధికారులను తనదైన శైలిలో మచ్చిక చేసుకొని వారి మన్నలను పొందుతూ, సపర్యలు చేస్తూ తోటి ఉద్యోగుల వద్ద తన పరిచయాలు, పలుకుబడినీ వివరిస్తూ ట్రాన్స్ ఫర్లు, డెప్యుటేషన్లు వంటి ఇతర కార్యాలయ పనులలో చక్రం తిప్పుతున్నట్లు చెబుతున్నారు. గతంలో తాను నూతలపాడు పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సమయంలో సుమారు రూ.14 లక్షల పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడడంతో అక్కడ సర్పంచ్ చిన్నయ్య కార్యదర్శి హరిబాబులు కట్టప్పతో డబ్బులు మొత్తం రికవరీ చేయించినట్లు తెలిసింది. అదేవిధంగా పర్చూరు నియోజకవర్గం వీరన్నపాలేనికి డెప్యుటేషన్‌పై వెళ్లి విధులు నిర్వహించే సమయంలో అక్కడ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఆ పంచాయతీ సర్పంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో తన పలుకుబడిని ఉపయోగించి కొత్తపేటకు వచ్చారు. అసలు ఆర్థిక వ్యవహారాలన్నీ గుమస్తా తన కనుసన్నల్లోనే జరుపుతూ అయితే కార్యదర్శే అంతా చేస్తున్నాడు అంటూ విష ప్రచారానికి పాల్పడుతుంటాడు.

దళితుడినని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు: కార్యదర్శి రమేష్‌బాబు



గ్రామ పంచాయతీలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్నీ సక్రమంగా జరిగాయని, ఎలాంటి అవకతవకలు జరగలేదని కొత్తపేట పంచాయతీ కార్యదర్శి బి రమేష్ బాబు తెలిపారు. తాను దళిత కార్యదర్శి అయినందున, ఈవోఆర్‌డి ప్రమోషన్‌లో ఉన్నందున తనపై డిపిఓ కార్యాలయ గుమస్తా ఎస్ వెంకటేశ్వర్లు, మరియు తమ కొత్తపేట పంచాయతీలో గుమస్తాగా పనిచేస్తున్న ఏ వెంకటేశ్వర్లు ఇద్దరూ జిల్లా ఉన్నతాధికారుల పేర్లు చెప్పి లేని ఫిర్యాదును ఉన్నట్లు చిత్రీకరించి ఆ ఫిర్యాదును చింపేయిస్తామని, రూ.10 లక్షలు డిమాండ్ చేసి తనను బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం దళితుడిననే తనపై కుట్ర పన్ని తన ప్రమోషన్‌ను అడ్డుకొని రాకుండా చేయాలని తనపై వివక్ష చూపుతున్నారని అన్నారు. లంచం ఇవ్వనని అడ్డం తిరిగినందుకు ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. తాను ఏ విచారణకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.



శ్రీకాంత్‌ను అభినందిస్తున్న నరేంద్రవర్మ

శ్రీకాంత్‌కు అభినందనలు

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ స్థాయిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్‌లో బాపట్లకు చెందిన కొల్లూరు వెంకట శ్రీకాంత్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం బాపట్లకే గర్వకారణమని బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ శ్రీకాంత్‌ను అభినందించారు. ఆదివారం బాపట్ల పట్టణంలో కర్లపాలెం రోడ్‌లోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద శ్రీకాంత్ స్వగృహానికి నరేంద్రవర్మ వెళ్లి ఆయనను దుశ్శాలువతో సత్కరించారు. ఉన్నత చదువుల ద్వారా అత్యున్నత ర్యాంకులు సాధించి బాపట్ల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని నరేంద్రవర్మ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరావు, దయా బాబు ఉన్నారు

చిన్నారుల తలరాతలు మార్చేది చదువే

ప్రజాశక్తి-కర్లపాలెం: చిన్నారుల తలరాతలు మార్చేది చదువేనని జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు అన్నారు. సార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంవిఆర్ డిగ్రీ కళాశాల వెనుక గల క్యాంపస్‌లో ఆదివారం 100 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. మిషన్స్ ప్రతినిధి స్టీవ్ కొలిన్స్ నేతృత్వంలో ఈ పంపిణీ జరుగగా ముఖ్య అతిథిగా దాసరి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న సార్డ్ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సమయాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. చెడు మార్గాలు అనుసరించకుండా తల్లిదండ్రులు, గురువు మాటలను పాటిస్తూ ఉన్నతమైన లక్ష్యాల దిశగా విద్యార్థులు పయనించాలన్నారు. మిషన్స్ ప్రతినిధి కొలిన్స్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పదని అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని, తమవంతుగా పేద విద్యార్థులకు సాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మాజీ సర్పంచ్ బన్నారావూరి శ్రీనివాసరావు, సంస్థ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

దొంగల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ

ప్రజాశక్తి-పంగులూరు: మన చుట్టూ తిరిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దొంగలు ఎప్పుడు ఎక్కడ ఏమి చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని, అలాంటి వారి పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు అన్నారు. నాలుగు నెలల క్రితం దొంగలు దొంగిలించిన సెల్‌ఫోన్‌ను, సొంతదారు అయిన జాగర్లమూడివారిపాలేనికి చెందిన ఉంగరాల ప్రసాదుకు ఆదివారం అందజేశారు. నాలుగు నెలల క్రితం బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు, ప్రసాదును అడ్రస్ అడుగుతూ ప్రసాద్ జేబులో ఉన్న సెల్ ఫోన్‌ను లాక్కుని వెళ్లిపోయారు. ప్రసాదు అదే రోజు సాయంత్రం రేణింగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సెల్ఫోన్ ఈఎంఐ నెంబర్ను ఆధారం చేసుకుని సాంకేతిక పరిజ్ఞానంతో, దొంగల నుంచి ఆ సెల్ ఫోను రాబట్టారు. ఆదివారం ప్రసాద్‌కు అందజేశారు. తన సెల్ ఫోనును దొంగల నుంచి రాబట్టి తనకు అందజేసిన రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావుకు, పోలీస్ సిబ్బందికి ఉంగరాల ప్రసాదు ధన్యవాదాలు తెలిపారు.

నాగభైరవ ఆదినారాయణకు సాహితీ పురస్కారం

అద్దంకి: పట్టణంలోని రామసుశీల నిలయం ఆవరణలో బాపట్ల రచయితల సంఘం ఆధ్వర్యంలో పురస్కార ప్రదానోత్సవ సభ ఆదివారం జరిగింది. భాగి కృష్ణమూర్తి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. ప్రముఖకవి, భాషా విభూషణ డాక్టర్ నాగభైరవ ఆదినారాయణకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహితీ పురస్కారం-2023 కింద పురస్కార నగదు రూ.10 వేలు, పట్టు బట్టలు, జ్ఞాపికను ఛారిటబుల్ ట్రస్టు పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ అందజేసి, ఘనంగా సత్కరించారు. బాపట్ల రచయితల సంఘ బాధ్యులు, సృజన, సాహితీ మిత్రమండలి అద్దంకి, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ప్రతినిధులు పురస్కార గ్రహీతను అభినందించి సన్మానించారు. పుట్టంరాజు మారుతీ ఆనంద్ చక్రధర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవిసమ్మేళనాన్ని బారసం కార్యదర్శి నందిరాజు విజయకుమార్ మరియు వడలి రాధాకృష్ణ సంయుక్తంగా నిర్వహించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు సమకాలీన సమస్యలపై స్పందించి, మంచి కవితలు చదివారు. పురస్కార సభకు ప్రముఖ కవి డివిఎ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బారసం అధ్యక్షులు తిమ్మన శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపకునిగా, కళాశాల ప్రాచార్యులుగా, బహుగ్రంథ రచయితగా, బహుగ్రంథ సంపాదకునిగా, దూర విద్యా పాఠ్యాంశాల రచయితగా ప్రసిద్ధి చెందిన ఆదినారాయణకు ఈ పురస్కారం ఇవ్వడం చాలా గొప్ప నిర్ణయం అని సభాపూర్వకంగా పురస్కార ప్రదాత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని అభినందించారు. బారసం గౌరవాధ్యక్షులు బత్తిన బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అన్న నాగభైరవ కోటేశ్వరరావుకు తగిన తమ్ముడని నిరూపించారని ఆదినారాయణను ప్రశంసించారు. అనంతరం పురస్కారానికి ప్రధాన కారణమైన మట్టిబండి దీర్ఘకావ్యాన్ని గూర్చి ఆర్‌వి రాఘవరావు మాట్లాడుతూ మట్టిబండి దీర్ఘకవిత మాత్రమే కాదని, దీర్ఘకాలం నిలిచే ఒక గొప్ప కవిత అని అన్నారు. సహృదయుల మనస్సులు గెలిచే కవిత అని, రైతును ఉత్తమ పురుషునిగా చేసుకుని చెప్పిన కథ అని, ఇది కర్షక వీరుని కథ అని అన్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత, ప్రదాతలను గూర్చి డాక్టర్ దేవపాలన, గాడేపల్లి దివాకర్‌దత్తు, తేళ్ల అరుణ, డాక్టర్ నూనె అంకమ్మరావు, వారణాసి రఘురామశర్మ, లక్కరాజు చంద్రశేఖర్, పిసీహెచ్ కోటయ్య తదితరులు అభినందన సందేశాలను అందించారు. పురస్కార సభకు ముందు శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం, పాలపర్తి జ్యోతిష్మతి, ఇలపావులూరి శేషతల్పశాయి, జె ప్రతాప్, పి వీరాంజనేయులు, జి వెంకటేశ్వర్లు, షేక్ బాబావలి, ఎల్ వెంకట్రావు, ఆక్సీ, సజ్జా వెంకటేశ్వర్లు, వంగర శ్రీధర్ కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి రుద్రయ్య, చుండూరి మురళీసుధాకర రావు, కెవి పోలిరెడ్డి, వామరాజు వెంకటేశ్వర్లు, ఓరుగంటి శ్రీనివాసరావు, బాచిన పూర్ణచంద్రరావు, పిఎల్‌వి నర్సింహారావు, కొండకావూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆదినారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రజాసంక్షేమమే ధ్యేయం రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, వర్గ, పార్టీ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రజల బాగోగులను అడిగి తెలుసుకుని ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమాన్ని గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జురెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి తన పాదయాత్ర సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి, అన్ని శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎంపిపి అరుణ, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ మార్డు చైర్మన్ జి. శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

7న సెమినార్‌ను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి


మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

'వ్యవసాయ సంక్షోభం – పరిష్కార మార్గాలు' అనే అంశంపై సెమినార్ ఒంగోలు బృందావన కళ్యాణ మండపంలో ఈనెల 7న జరుగుతుందని, ఇందులో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు పిలుపు నిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం గాలి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి వెకటరావు మాట్లాడుతూ వ్యవసాయం రైతుకు భారంగా మారిందన్నారు. ప్రభుత్వాలు వ్యవసాయాన్ని కార్పొరేట్లకు వదిలివేయటంతో రైతుకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రైతుల ఆత్మ హత్యలు కొన సాగుతున్నాయన్నారు. రైతుల వద్ద ఉన్న అదనపు పొగాకుకు పెనాల్టీ లేకుండా కొనుగోలు చేయాలని కమిటీ నిర్ణయించిందన్నారు. పంటల బీమా రైతులందరికీ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 7న నిర్వహి స్తున్న సెమినార్‌లో ఎఐకెఎస్ జాతీయ కార్యదర్శి విజు కృష్ణన్, ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు, ఇతర రైతు సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. జిల్లాలోని రైతాంగం పాల్గొని సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.మాబు, పిల్లి తిప్పారెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, ముప్పరాజు బ్రహ్మయ్య, మల్లెల కొండయ్య, గాలి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నల్లూరి కృష్ణయ్య, వేజండ్ల శింగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీహర్షిణి విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

అరబిందో ఫార్మసీ కంపెనీ డిగ్రీ బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థులకు ఆదివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు డిగ్రీ విద్యార్థుల నెల జీతం రూ.15,000, పీజీ విద్యార్థుల నెల జీతం రూ.17,000 చెల్లిస్తారని సంస్థ హెచ్‌ఆర్ స్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ కాలేజీ స్థాపించిన నాటి నుంచి ప్రతి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు యూనివర్సిటీ స్థాయి మొదటి ర్యాంకులతో పాటు డిగ్రీ స్థాయిలోనే క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్న ఏకైక సంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ఈనెల 8 ,9 తేదీల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు విప్రో, టెక్ మహేంద్ర, హెచ్‌సిఎల్, అమెజాన్ వంటి కంపెనీలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కవిత, దాది ఆంజనేయులు, పిజి కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాస్ రావు, గిరీష్ , దుర్గాంజనేయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అంగన్‌వాడీలపై

పుడ్ కమిషన్ చైర్మన్ వేధింపులు ఆపాలి

- మెస్ ఛార్జీలపై చర్చలు జరపాలి

- ఎస్‌ఎఫ్‌ఐ, సిఐటియు నేతల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హాస్టల్, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచకుండా, ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి నిర్వహిస్తున్న పర్యటనను ఖండిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ, సిఐటియు జిల్లా కమిటీల నేతలు తెలిపారు. స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి వార్డెన్ లు, అంగనాడీ కార్యకర్తల పై వేధింపులు మానుకొని, మెస్ ఛార్జీల అంశంపై విద్యార్థి, కార్మిక సంఘాలతో చర్చలు జరపాలన్నారు. ఉదయం- పూరి, గుడ్లు, ఆలు కుర్మా, చిక్కి, మధ్యాహ్నం చికెన్ బిర్యాణి, శారువ, గోంగూర, సేమియా పాయసం, సాయంత్రం సాంబార్, క్యారెట్, పెసరపప్పు, మజ్జిగ అరటిపండు హాస్టల్ విద్యార్థులకు అందించడానికి ప్రభుత్వం మెస్ ఛార్జీ రోజుకి రూ.53 నిర్ణయించినట్లు తెలిపారు. మెనూ అమలు చేయడం కోసం నియమించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లు పరిశీలిస్తూ గత ప్రభుత్వం రోజుకి రూ.46 రూపాయలు కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం అదనంగా రూ. 7రూపాయలు పెంచి, గతం కంటే మరుగైన మెనూ, చార్జీలను పెంచిందని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మెనూ అమలు చేయని వారిని సస్పెండ్ చేస్తూ, అవమానపరిచే విధంగా మీడియాలో మాట్లాడుతున్న విజయ ప్రతాపరెడ్డి వైఖరిని ఎస్‌ఎఫ్‌ఐ ఖండిస్తుందన్నారు. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. 5 ఏళ్ల తర్వాత రూ. 7రూపాయలు పెంచి కోట్ల రూపాయలతో పేపర్లో యాడ్స్ ఇచ్చి ఆర్భాటపు ప్రచారం చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీ విద్యార్థికి రూ.1.75 పైసలు, మధ్యాహ్న భోజన పథకంలో ఎలిమెంటరీ విద్యార్థికి రూ.5.40 పైసలు, హైస్కూల్ విద్యార్థికి రూ.8.70 ఇచ్చి పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం చెబుతుందన్నారు. పెరిగిన ధరలకు ఈ మెస్ ఛార్జీలు ఏమాత్రం సరిపోవన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు అన్నం పెడుతున్న అంగన్‌వాడీలకు ప్రభుత్వం నుంచి ఆదరణ లేకపోగా అవమానాలు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులు శశాంత్, హేమంత్ ఉపాధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'దాచూరి' వైద్య శిబిరం విజయవంతం

1,415 మంది రోగులకు మందులు పంపిణీ


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


వైద్యశిబిరానికి వచ్చిన రోగులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక డిఆర్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్యశిబిరానికి 1,415 మంది బిపి, షుగర్, ఫిట్స్ రోగులు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో న్యూరాలజీ డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ ఎల్.జాన్ రిచర్డ్స్, ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ ఎస్. ధీరజ్ బాబు, డాక్టర్ ఎస్.సందీప్ ప్రకాష్, డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ ఎం.రవితేజ, డాక్టర్ పి.చైతన్య, వైద్య సేవలు అందించారు. క్యాంపులో 1,415 మంది పేషంట్లు హాజరై వైద్య సేవలు పొందారు. వారికి రూ.200లకే 2.నెలలకు సరిపడా మందులు, అతితక్కువ ధరకే ఇన్సులిన్‌ను అందించారు, వైద్య శిబిరం నిర్వహణకు రాపర్లకు చెందిన అన్నెం పేరమ్మ రూ.25 వేలు, చీమకుర్తికి చెందిన డాక్టర్ బి.జవహర్ రూ.10 వేలు విరాళంగా అందజేశారు. దాచూరి రామిరెడ్డి వైద్య శిబిరం పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులు, వివిధ విభాగాల వాలంటీర్లు, విరాళం అందించిన దాతలకు వైద్య శిబిరం కన్వీనర్ మాదాల వెంకటరావు ధన్యవాదాలు తెలిపారు.